ఆరోగ్యమే మహాభాగ్యం

- ప్రజారోగ్య పరిరక్షణకు 'జగనన్న ఆరోగ్య సురక్ష'
- ఆరోగ్య సురక్ష శిబిరం ప్రారంభోత్సవంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స, ఎంపీ బెల్లాన


చీపురుపల్లిరూరల్(గరివిడి): వృద్ధురాలికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్డును అందజేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ,ఎంపీ బెల్లాన చంద్రశేఖర్


మెంటాడ(గజపతినగరం రూరల్): ముచ్చర్లలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య


బొండపల్లి: ముద్దూరులో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ చలంనాయుడు,జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా, ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గరివిడి మండలంలోని కొండశంబాం సచివాలయం పరిధి చుక్కవలస గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాన్ని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజారోగ్యం కోసం ఓ అద్భుత కార్యక్రమానికి సీఎం జగన్ నాంది పలికారన్నారు. సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం నవంబర్–15 వరకు ప్రభుత్వం నిర్వహించనుందని, ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు. శిబిరాల్లో వైద్య నిపుణులు వివిధ వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు వాటి నివారణకు చికిత్స చేస్తారని, ప్రతీ వ్యక్తి కుటుంబం పేరు మీదన ఆరోగ్య సమాచారంతో కూడిన హెల్త్ కార్డు అందిస్తారని చెప్పారు. ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు పేర్కొన్నారు. నేత్ర సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు, 60 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఉచితంగా కళ్లద్దాలు అందించే ఆలోచన చేస్తోందన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఇంటివద్దే వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో సీఎం జగన్ 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, తాజాగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ధీర స్వచ్ఛంద సంస్థ అధినేత బొత్స సందీప్, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ మీసాల విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ భాస్కరరావు, ఆర్డీఓ అప్పారావు, మండల ప్రత్యేకాధికారి విశ్వేశ్వరరావు, ఎంపీడీఓ జి.భాస్కరరావు,తహసీల్దార్ టి.గోవింద్, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీలు.జి.వెంకట అప్పలరాజు,గుడి వాడ శ్రీరాములనాయుడు, శంబాం పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు, మండల జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్ పాల్గొన్నారు.


దత్తిరాజేరు: షికారుగంజిలో కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య


గంట్యాడ: బుడతానపల్లిలో రోగులకు ఇచ్చే మందులను పరిశీలిస్తున్న ఎంపీపీ హైమావతి

- కొత్తవలస: మండలంలోని ముసిరాం సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు సందర్శించారు. శిబిరంలో అందిస్తున్న సేవలపై వైద్యులను ఆరా తీశారు.
- బొండపల్లి: మండలంలోని ముద్దూరు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని అధికారులతో కలిసి ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు ప్రారంభించారు.
- జామి: మండలంలోని విజినిగిరి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపీపీ సబ్బవరపు అరుణ,జెడ్పీటీసీ గొర్లె సరయు శనివారం ప్రారంభించారు. శిబిరంలో 313 మందికి వైద్యులు వివిధ వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.
- గంట్యాడ: మండలంలోని బుడతానపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి ప్రారంభించారు. ప్రజలను సంపూర్ణ ఆరోగ్య వంతులుగా చేయడం కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.
- చీపురుపల్లి: మండలంలోని రామలింగాపురంలో శనివారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు సందీప్, ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీషతో కలిపి ప్రారంభించారు. జెడ్పీ సీఈఓ కె.రాజ్‌కుమార్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


గుర్ల: పాలవలసలో వృద్ధుడికి మందులు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు


వేపాడ: రామస్వామిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


కొత్తవలస: ముసిరాంలో నేత్రపరీక్షల శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు


మెరకముడిదాం: ఉత్తరావల్లిలో రోగులకు మందులు అందజేస్తున్న బొత్స సందీప్


జామి: విజినిగిరిలో మాట్లాడుతున్న వైద్యాధికారి వనజ


చీపురుపల్లి: రామలింగాపురంలె శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ

ప్రతి ఇంటికీ రక్ష.. ఆరోగ్య సురక్ష

గుర్ల/ మెరకముడిదాం: 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం ప్రతి ఇంటికీ రక్ష అని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గుర్ల మండలంలోని పాలవలస, మెరకముడిదాం మండలం ఉత్తరావల్లిలో శనివారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం జగన్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఉత్తరావల్లిలోని ఆరోగ్యసురక్ష శిబిరాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు సందీప్‌బాబు సందర్శించారు. ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్‌ఎంపీపీలు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

దత్తిరాజేరు/ మెంటాడ(గజపతినగరం రూరల్): ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా దత్తిరాజేరు మండలం షికారుగంజి, గజపతినగరం మండలంలోని ముచ్చర్ల గ్రామంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. ఆయా శిబిరాల్లో వైద్యులు ప్రజలకు అందించిన వైద్యసేవలను పర్యవేక్షించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి భరోసా

లక్కవరపుకోట/శంగవరపుకోట/ వేపాడ: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం ప్రజారోగ్యానికి భరోసా కల్పిస్తోందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎల్.కోట మండలంలోని చందులూరు, ఎస్.కోట మండలంలోని గోపాలపల్లి, వేపాడ మండలంలోని రామస్వామిపేటలో గ్రామంలో శనివారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందివ్వాలని, గ్రామస్థాయిలో పరిష్కారం కాని అనారోగ్య సమస్యలు ఉంటే వారిని పెద్ద ఆస్పత్రులకు తరలించాలని వైద్యులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

శృంగవరపుకోట: రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి వైద్యం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సూచించారు. ఎస్.కోటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 125 మంది వైద్య నిపుణులను ఎంపిక చేసి వారి ఆధ్వర్యంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో సాధారణ వైద్యసేవలతో పాటు నేత్ర పరీక్షలు కూడా చేస్తారని, అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నెలరోజుల పాటు ఈ శిబిరాలు కొనసాగుతాయని చెప్పారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే సీఎం జగన్ లక్ష్యం అన్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు తైనాల విజయకుమార్, డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, వేపాడ జెడ్పీటీసీ సి.ఎస్.అప్పారావు, నియోజకవర్గంలోని అయిదు మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కేజేబీవీ విద్యార్థినులు


చీపురుపల్లిరూరల్(గరివిడి): ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో కేజీబీవీ ఉపాధ్యాయినులు


జామి: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో కేజీబీవీ ఎస్ఓ జ్యోతి


మెరకముడిదాం: వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని సమీరను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయానికి(కేజీబీవీ) చెందిన ఇంటర్ విద్యార్థినులు కె.ఝాన్సీ, కె.భవానీ, ఎస్.తరణి, వై.భార్గవి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 29న విజయనగరం జిల్లాలోని రాజీవ్ క్రీడామైదానంలో అండర్–19 విభాగంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో వీరు ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టులో స్థానం సాధించారు. విద్యార్థినులను కేజీబీవీ ఎస్ఓ ధనలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

కుమరాం కేజీబీవీ నుంచి నలుగురు..

జామి: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కుమరాం కేజీబీవీ విద్యార్థినులు నలుగురు ఎంపికయ్యారు. ఈనెల 29న స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–19 విభాగంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థినులు వి.మానస, ఎస్.రమ్య, ఎస్. ప్రవల్లిక, పి.సాయిమానస చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ బి.జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

వాలీబాల్‌పోటీలకు బిల్లలవలస విద్యార్థిని

మెరకముడిదాం: మండలంలోని బిల్లలవలస ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జి.సమీర రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలకు ఎంపికైందని ఆపాఠశాల హెచ్‌ఎం జి.సంజీవరావు శనివారం తెలిపారు. విద్యార్థిని హెచ్‌ఎంతో పాటు పీడీ వి.వి.రమణారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

అర్హులందరికీ పథకాలు


వేపాడ: బొద్దాంలో మహిళకు పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి


మెంటాడ(గజపతినగరం రూరల్): మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

వేపాడ: పార్టీలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. బొద్దాంలో శనివారం' గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరిస్తూ,వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ జోనల్ కన్వీనర్ ఎం.సత్యనారాయణ, నెడ్‌క్యాప్‌డైరెక్టర్ పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, నాయకులు వెంకటరమణ, హరిబాబు,జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశానికే ఆదర్శం

మెంటాడ(గజపతినగరం రూరల్): ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గజపతినగరం మండలంలోని ముచ్చర్ల గ్రామంలో శనివారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు.జెడ్పీటీసీ గార తవుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, నాయకులు బెల్లాన త్రినాథరావు, కరణం ఆదినారాయణ, బూడి వెంకటరావు, ఎంపీడీఓ కిశోర్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుర్ల మండలంలోని పెనుబర్తి, గజపతినగరం మండలంలోని పురిటిపెంట, చీపురుపల్లిలోని దేవాంగులవీధి, కొత్తఅగ్రహారం, ఎస్.కోటలోని దేవిగుడి జంక్షన్‌లో మండపాల వద్ద శనివారం అన్నదానం చేశారు. – గుర్ల/చీపురుపల్లి/గజపతినగరం/శృంగవరపుకోట


శృంగవరపుకోట: ఎస్.కోటలో అన్నప్రసాదం వడ్డిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు


చీపురుపల్లి: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ బొత్స సందీప్


గజపతినగరం: అన్న ప్రసాదం వడ్డిస్తున్న ఎస్‌ఐ గంగరాజు, గ్రామపెద్దలు


గుర్ల: పెనుబర్తిలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభం


పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట: నియోజకవర్గ కేంద్రం శృంగవరపుకోటలో వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శనివారం ప్రారంభించారు. అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మోపాడ కుమార్, నియోజకవర్గంలోని అయిదు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

రైతుల బయోమెట్రిక్ సేకరణ

బొండపల్లి: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా మండలంలోని అంబటివలస గ్రామంలో సమగ్ర భూరీ సర్వేను రెవెన్యూ సిబ్బంది పూర్తి చేశారు.గ్రామంలో సంబంధిత భూముల రైతుల వివరాలను ఆన్‌లైన్‌చేసి శాశ్వత భూహక్కు పత్రాలు అందజేసేందుకు వారి బయోమెట్రిక్‌ను రెవెన్యూ సిబ్బంది శనివారం సేకరించారు. మండలంలో 16 గ్రామాల్లో సర్వే పూర్తి చేసినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపా రు. డీటీ శివ, ఎంపీటీసీ తాళ్లపూడి అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు టి.రామస్వామి, వీఆర్‌ఓ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు


రికార్డులు తనిఖీ చేస్తున్న పీఓ నాగమణి

మెంటాడ(గజపతినగరం రూరల్): గజపతినగరంలోని ముచ్చర్ల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గజపతిన గరం ఐసీడీఎస్ పీఓ పి.నాగమణి శనివారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులు, పౌష్టికాహార నిల్వలను పరిశీలించారు. చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్యను పరీక్షించారు. పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందిస్తున్నప్పటికీ, పూర్వ ప్రాథమిక విద్య బోధన సరిగా లేదని కేంద్రం కార్యకర్తపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని పీఓ అన్నారు. ఆమె వెంట సూపర్ వైజర్ శ్యామలత ఉన్నారు.

అలమండలో తాగునీటి బోర్ల ఏర్పాటు

జామి: మండలంలోని అలమండ గ్రామంలో మండల పరిషత్ నిధులతో అయిదు తాగునీటిబోర్ల ఏర్పాటు పనులను మాజీ ఎంపీపీ కాకర్లపూడి సూరిబాబురాజు, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు శనివారం ప్రారంభించారు. గ్రామంలో గేదెల అప్పలనాయుడు కల్లాల వద్ద, బీల ముత్యాలనాయుడు కల్లాలు, బంగారు దేముడు కల్లాల వద్ద, మెట్ట కాలనీలో బోర్ల ఏర్పాటుకు డ్రిల్లింగ్ చేయించారు. సర్పంచ్ కోట పాపమ్మ,ఉప సర్పంచ్ లగుడు దేముడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహం


నగదు ప్రోత్సాహం అందుకున్న విద్యార్థులతో డీఎఫ్ఓ వెంకటేష్

దత్తిరాజేరు: స్థానిక ఉన్నత పాఠశాలలో 2022–23 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో మొదటి అయిదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కర్నాటకలో ఐఏఎస్‌గా పని చేస్తున్న ఆ పాఠ శాల పూర్వ విద్యార్థి, పోరలి గ్రామానికి చెందిన మిత్తిరెడ్డి కూర్మారావు నగదు బహుమతులు ప్రకటించారు. నగదు ప్రోత్సాహాన్ని జిల్లా అటవీశాఖ అధికారి ఎస్.వెంకటేష్ చేతుల మీదుగా విద్యార్థులకు శనివారం అందజేశారు. పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన బి.ఉపేంద్రకు రూ. 5వేలు, ద్వితీయ స్థానం సాధించిన ఆర్.హేమంత్‌కుమార్‌కు రూ.3వేలు, తర్వాత స్థానాల్లో నిలిచిన దిలీప్‌కు రూ.2 వేలు జగదీష్,అనంత్ కుమార్‌కు రూ.1,500 చొప్పున అందజేశారు. హెచ్‌ఎం రామునాయుడు, ఐఏఎస్ కూర్మారావు తండ్రి ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గంట్యాడ: స్థానిక విద్యుత్‌సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్‌శాఖ డీఈ బి.వి.రమణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో మండలంలోని కొఠారుబిల్లి, కితుబర్తి, బుడతానపల్లి, పెణసాం, చినమానాపురం, గొడియాడ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహ కరించాలని కోరారు.